ప్రజల మాట ప్రగతి బాట

ఎల్బీ నగర్ నియోజకవర్గం



నాగోలు డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు డప్పు వినోద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు వేణు, తదితరులు



లింగోజిగూడ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు తిలక్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, యువకులు



ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# ప్రచార హోరు.. చేరికల జోరు

- సభలు, సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలతో దూసుకెళ్తున్న సుధీర్‌రెడ్డి
- ప్రచారాన్ని హోరెత్తిస్తున్న శ్రేణులు
- ఇంటింటా పథకాల వివరణ.. ఓట్ల అభ్యర్థన
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- ఎల్బీ నగర్‌లో గెలుపు బీఆర్ఎస్‌దే..
- ఎల్బీ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వినాయకుడికి విగ్రహాన్ని అందించి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న మల్లికార్జున భక్త సమాజం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీశ్‌గౌడ్, చిత్రంలో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు

ఎల్బీనగర్, నవంబర్ 15: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోలు గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సగ్గు వేణుతో పాటు పలువురు నాయకులు స్థానిక మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, డప్పు వినోద్ ఆధ్వర్యంలో, లింగోజిగూడ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు తిలక్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్బీనగర్ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేశామన్నారు. ఎల్బీనగర్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగోలు నాయకులు రాజారెడ్డి, చెరుకు ప్రశాంత్‌గౌడ్, సుధాకర్ చారి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, వరప్రసాద్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్‌లో బీజేపీ నుంచి చేరిన సగ్గు వేణు, మల్లెల శ్రీకాంత్, జిల్లా మహేశ్, డప్పు నిరంజన్, శ్రీను, శ్రీశైలం, వంశి, రాజు, నవీన్, రాము, కాంగ్రెస్ నుంచి రమేశ్, రమణ, రాజలింగం, జగదీశ్, యశ్వంత్, హేమంత్, శ్రీనివాస్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

### ముంపు సమస్యకు పరిష్కారం చూపాం

మన్సూరాబాద్, నవంబర్ 15: లోతట్టు కాలనీల ప్రజలు ఏండ్ల తరబడిగా ఎదుర్కొంటున్న వరదనీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాగోల్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సౌత్‌ఎండ్ పార్కు కాలనీ, సెవన్‌హిల్స్‌కాలనీ, ద్వారకానగర్, డీపీనగర్, సాయిసప్తగిరి కాలనీ, జనప్రియ ఎన్‌క్లేవ్, శ్రీసాయినగర్, సాయి రాఘవేంద్రకాలనీ, కీర్తన ఎన్‌క్లేవ్, మధురానగర్ ఫేజ్-1, 2, ధనలక్ష్మీనగర్, బృందావన్‌కాలనీ, ఆదిత్యనగర్, విజయగార్డెన్స్, న్యూఅజయ్‌నగర్, అయోధ్యనగర్, శివాణీనగర్, శ్రీనివాసకాలనీ, బండ్లగూడ విలేజ్‌ల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొనడంతో పాటు ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, సుర్వి రాజుగౌడ్, ప్రమీల, మైసయ్య, సీతారాములు, ఈశ్వరయ్య, సతీశ్‌యాదవ్, కత్తుల రాంబాబు, దూగుంట్ల నరేశ్, భాస్కర్‌యాదవ్, రంజిత్ పాల్గొన్నారు.

### మద్దతు తెలిపిన మల్లికార్జున భక్త సమాజం

మన్సూరాబాద్, నవంబర్ 15: మన్సూరాబాద్ డివిజన్ ఎంఈరెడ్డి గార్డెన్‌లో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మల్లికార్జున భక్త సమాజం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగోని సతీశ్‌గౌడ్ హాజరై బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, గిరి, సురేందర్, అంజి, విష్ణు, నరేందర్, జగన్ పాల్గొన్నారు.

### ప్రజా నాయకుడు సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 15: సమస్యల పరిష్కారంపై నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు సుధీర్‌రెడ్డి అని బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని సామనగర్, సీబీఐ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**చైతన్యనగర్‌లో...**

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో చైతన్యనగర్, టీచర్స్ కాలనీల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బద్రి, మురళి, సతీశ్, వంశీ రాజు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి

హయత్‌నగర్, నవంబర్ 15: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని ముదిరాజ్ కాలనీ, కాస్బాగ్ ఓల్డ్ విలేజ్, హైకోర్టు కాలనీ, ద్వారకామయినగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, నక్క రవీందర్‌గౌడ్, డ్యాగల రాకేశ్ కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డి, బాలకృష్ణ యాదవ్, పారంద రమేశ్, గుడాల సందీప్, మధు, తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీలంతా బీఆర్ఎస్ వెంటే..

వనస్థలిపురం, నవంబర్ 15: ముస్లిం మైనార్టీలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఎల్బీనగర్‌లో సుధీర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, వార్డు కమిటీ సభ్యుడు మహ్మద్ సయీద్ పాషా తెలిపారు. హస్తినాపురం డివిజన్‌లోని దాతు నగర్, ఆఫీసర్స్ కాలనీల్లో మైనార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో చేశారన్నారు. జాతీయ పార్టీలు ప్రతీసారి తమను మోసం చేస్తున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముదబ్బీర్ ఖాన్, అబ్బాస్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బొడ భిక్షపతి, మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, నాయకులు జోగు రాములు, రుద్రాల స్వామి తదితరులు. - ఎల్బీనగర్, నవంబర్ 15

## ఎల్బీ నగర్ అసెంబ్లీ బరిలో 48 మంది అభ్యర్థులు

ఎల్బీనగర్, నవంబర్ 15: ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 48 మంది అభ్యర్థులు నిలిచారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఎల్బీనగర్ రిటర్నింగ్ కార్యాలయంలో జరిగింది. ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల కోసం మొత్తం 62 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల పరిశీలనలో భాగంగా ఐదుగురి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజైన బుధవారం మరో 9 మంది అభ్యర్థులు తన నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల బరిలో 48 మంది నిలిచారు. నామినేషన్లను ఉపసంహరించుకున్న వారిలో స్వతంత్ర్య అభ్యర్థులు పోతుగంటి ప్రశాంత్, సామ రంగారెడ్డి, ఎస్. తిరుమల్‌రెడ్డి, పెండ్యాల వినోద్‌కుమార్, చింత కల్యాణ్‌కుమార్, బీరం నాగార్జున, నల్లమడుగు శోభారాణి, సామ దేవేందర్‌రెడ్డి, కొమిరెల్లి రాజిరెడ్డి ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగియడంతో ఎన్నికల ప్రచార పర్వం ఊపు అందుకోనున్నది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30వ తేదీన నిర్వహించనున్నారు.

## జీవితంలో లక్ష్యం ఎంచుకుని సాధించాలి: జేడీ లక్ష్మీనారాయణ

హయత్‌నగర్, నవంబర్ 15: విద్యార్థులు తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించుకోవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ''వ్యక్తిత్వ వికాసం'' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆలక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువులపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, స్మార్ట్ ఫోన్లను, చెడుకు కాకుండా విజ్ఞానానికి ఉపయోగించాలన్నారు. ఆడ పిల్లలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా జాగ్రత్తగా దేశానికి సేవ చేసే వారిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

## మిథనాల్, ఇథనాల్ యూనిట్లపై పోలీసుల ఆకస్మిక తనిఖీ

హయత్‌నగర్, నవంబర్ 15: హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ వద్దనున్న పేరాల ఏజెన్సీపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి మిథనాలు, ఇథనాల్ స్టాక్‌ను రికార్డులతో సహా పరిశీలించినట్లు హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోడౌన్ నుంచి మిథనాలు, ఇథనాలు స్టాక్‌ను తీసుకెళ్లే వారి వివరాలను తప్పకుండా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు నాటు సారాను పూర్తిగా కట్టడి చేయడంలో మిథనాల్, ఇథనాల్‌కు అందుకు ప్రత్యామ్నాయంగా వాడే అవకాశాలున్నందున సంబంధిత యూనిట్లపై తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. వైన్స్ దుకాణాల గడువు ముగుస్తుండటంతో తుర్కయాంజాల్ ప్రాంతంలోని మద్యం దుకాణాలను తనిఖీలు చేసి నిల్వ ఉన్న స్టాక్స్‌ను, విక్రయాలను పరిశీలించారు. ఈ దాడుల్లో ఎస్ఐ జి.హనుమంతు, సిబ్బంది నాగరాజు, సత్యనారాయణ, శేఖర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE : R.R. DISTRICT AT : L.B.NAGAR**

**O.S.No. 969 OF 2022**

Between:
Dasari Sripathi Rao,
S/o. Late D.Suryanarayana,
Aged about 73 Years,
Occ: Retd. Employee
R/o H.No. 6-3-124/231,
Rajanagar, M.S.Maktha
Khairatabad, Hyderabad ...Plaintiff
AND
K.P.S.Krishna, S/o Late Sitaramaiah
Aged about 66 Years, Occ: Business,
R/o. H.No. 3-7-51/51,
Janapriya Enclave, L.B.Nagar,
Hyderabad. ...Defendant

Take notice that the plaintiff filed suit against you for recovery of Rs.5,16,000/- with interest. The suit stands posted to 29-11-2023 for your appearance before the above court and if you fail to appear in person or by an advocate 29-11-2023 at 10:30 A.M. before the above court, you will be set ex-parte and the case will be decided in your absence.

**// BY ORDER OF THE COURT//**

**Sd/- M.S.MANI**, Advocate
H.No.A-14, Southend Park,
Moonsurabad, L.B.Nagar,
Hyderabad-68,
Ph. No. 9866360547